విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, జులై 2024

కరువు సీమలో ప్రాజెక్టులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

సాగునీరు తేవడంలో నా వంతు పాత్ర పోషిస్తా

ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్

విశాలాంధ్ర-అనంతపురం: రాయలసీమ నీటి హక్కుల కోసం దశాబ్దాల నుంచి పోరాడుతున్నా.. మనకు న్యాయం జరగడం లేదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాయలసీమ ప్రజా సంఘాల మరియు సాహిత్య సంస్థల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కథ కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులుతో కలసి ఆయన పాల్గొన్నారు. ముందుగా దివంగత రచయితలు సింగమనేని నారాయణ, దేవ పుత్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అత్యంత పూర్తి నిర్లక్ష్యనికి గురైన ప్రాంతం ఉమ్మడి అనంతపురం జిల్లా అన్నారు. అది పరిశ్రమల స్థాపించడంలో కానీ, పెట్టుబడులు రాబట్టడంలో కానీ, ఉపాధి అవకాశాలలో కానీ ఇలా అన్ని రంగాల్లో విఫలం అయ్యామన్నారు. దీని వలన 20ఏళ్లు వెనక్కు వెళ్లిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాయలసీమకు నీరందించడంలో టీడీపీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. గత పదేళ్ల నుంచి హంద్రీనీవా రావడం వలన కొంత ప్రయోజనం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం హెచ్చెల్సీ ఆధునీకరణ, హంద్రీనీవా కాలువ వెడల్పు వంటివి చేయాల్సి ఉందన్నారు. పేరూరు, బీటీపీ ప్రాజెక్టులకు నీరందించ డానికి పరిటాలసునీత, కాల్వ శ్రీనివాసులు కృషి చేస్తున్నా రన్నారు. గతంలో తాను రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా హంద్రీనీవా ద్వారా మా బండ్లపల్లి చెరువుకు 0.2టీఎంసీలు సాధించానన్నారు. జిల్లాకు మంచి చేయడం కోసం తన వంతుగా సహకారం అందిస్తానని.. మీరు ఎప్పుడైనా సరే ఏం చేయాలన్నది చెబితే చాలని దగ్గుపాటి అన్నారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో నీటి ప్రాజెక్ట నిర్లక్ష్యం వల్ల అనంతపురం జిల్లా కోలుకోలేని స్థితికి దిగజారింది అని మరి ముఖ్యంగా అత్యంత వెనుకబడిన ప్రాంతం కళ్యాణదుర్గం మరియు రాయదుర్గం ప్రాంతం కు ఊపిరి అయినా బీటీపీ కు కృష్ణా జలాలు తరలించడం,ఉంతకల్లు రిజర్వుయర్, హెచ్ ఎల్ సి ఆధునికరణ లాంటి ప్రాజెక్టుల పూర్తి నిర్లక్ష్యం వల్ల చాలా నష్టం జరిగిందని వ్యాఖ్యానిస్తూ కచ్చితంగా ఈ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సరిపూటి రమణ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, రచయితలు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

మీరు ఇళ్ల స్థలాలు అడుగుతున్నారు...

మేము ఇళ్లే కట్టించి ఇస్తాం

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురంలో మున్సిపాల్టీ ఏర్పడి 60 ఏళ్లైంది.. అప్పటి నుంచి ఎంతో మంది కార్మికులు పని చేస్తున్నారు.. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇళ్ల కట్టుకోవడానికి జానెడు భూమి ఇవ్వలేదు.. ఇదీ అనంతపురం నగర పాలక సంస్థలో పని చేస్తున్న కార్మికుల ఆవేదన. తమకు మీరైనా ఇళ్ల పట్టాలు ఇవ్వాలంటూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు. అనంతపురంలోని అర్బన్ కార్యాలయానికి నగరపాలక సంస్థ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 16 రోజుల పాటు ఇంటి పట్టాలు, కార్మికుల సంఖ్య పెంపు కోసం పోరాటం చేశామన్నారు. అప్పట్లో పాలక వర్గం స్పందించి.. కార్మికుల సంఖ్య పెంచడంతో పాటు ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పటి వరకు అది నెరవేర్చలేదన్నారు. బుక్కరాయ సముద్రం దేవర కొండ పక్కన తాము గుడిసెలు వేసుకొని 8 నెలలు కావస్తున్నా.. నేటికీ పట్టించుకునే వారు లేరన్నారు. కావున తమకు ఇళ్ల పట్టాలతో పాటు రిటైర్ అయిన 188 స్థానంలో కార్మికులకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి వారితో మాట్లాడుతూ మీరు ఇళ్ల పట్టాలు మాత్రమే అడిగారు.. మేము ఇళ్లు కూడా కట్టించి ఇస్తామన్నారు. గతంలో ఏం జరిగిందన్నది పక్కన పెట్టి.. మీ సమస్య పరిష్కారం కోసం చొరవ చూపుతానని హామీ ఇచ్చారు.

రామోజీరావు స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : పత్రికా రంగం, సేవారంగాల్లో నైతిక విలువలు పాటిస్తూ సమాజాభి వృద్ధికి దోహదం చేసిన రామోజీరావు స్ఫూర్తితో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శనివారం స్థానిక ఎస్వీ రెసిడెన్సి లో స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహులు ఆధ్వర్యంలో రామోజీరావు సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. ఆయన చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. అవినీతి రహిత సమాజం కోసం రామోజీరావు తపించారని ఆయన్ను కలవడానికి అవకాశం లేకపోయిందని , మృతి చెందిన తర్వాత సమాచారం తెలుసుకొని హైదరాబాద్ వెళ్లి నివాళి అర్పించారని గుర్తు చేసుకున్నారు. రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్టీ రామారావు, చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాల స్థాపనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారం అందించారని గుర్తు చేశారు. రామోజీరావు స్ఫూర్తితో కళ్యాణదుర్గం నియోజకవర్గం లో రహదారుల నిర్మాణం సాగునీటి ప్రాజెక్టుల స్థాపన విద్యా వైద్య రంగాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. పండ్ల తోటల పెంపకం అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. పత్రికల్లో నైతిక విలువలు పాటిస్తూ సేవా రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన రామోజీరావు స్ఫూర్తిని నేటి యువతరం అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత, కవి డాక్టర్ రాధేయ, బలరామాచర్య, శ్రీశైల ప్రభ, శ్రీదేవి, మల్లికార్జున, ప్రముఖ గాయకుడు లెనిన్, సీనియర్ జర్నలిస్టులు తిప్పేస్వామి, లింగ ప్రసాద్ లు రామోజీరావు సేవాకార్యక్రమాలను కొనియాడారు స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు రమేష్ చౌదరి, నరసింహారెడ్డి, మధు, బసవన్న గౌడ్, విజయ్ కృష్ణ, అశోక్, పాపన్న, ఆంజనేయులు , మనోహర్, అర్జున్, మల్లికార్జున గౌడ్, మంజు, గుప్త, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్పు మనమే గీతం విడుదల..

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ : స్త్రీ సాధికారతపై నిర్మించిన మార్పు మనమే అనే గీతాన్ని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెర్రర్ ఆర్డీటీ మెయిన్ ఆఫీసులో డైరెక్టర్ల సమక్షంలో విడుదల చేశారు. గాయకులు గీత మాధురి, రామ్ మిరియాల, సమీరా భరద్వాజ్, ఇంద్రావతి చౌహాన్, అదితి భావరాజు ఈ గీతాన్ని ఆలపించారు. ఆర్డీటీ, స్త్రీ శక్తీ ప్రాజెక్ట్ భాగంగా 'నేనూ శక్తిని' అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రముఖ గాయిని గాయకులతో మార్పు మనమే అనే గీతాన్ని నిర్మించారు. ఈ గీతం స్త్రీ సాధికారత, మహిళా అభివృద్ధి, మహిళల అవకాశాలు,, వారిలో సాధించగల సామర్థ్యం గురించి వెల్లడిస్తు న్నది. ఈ సందర్భంగా అన్నే ఫెర్రర్ మాట్లాడుతూ, "సంగీతం, సాహిత్యానికి మనసులను కదలించే శక్తి ఉందన్నారు. పాటలు సమాజ నిర్మాణానికి సందేశాన్ని అందించి పాత్రను పోషించబోతుం దని పేర్కొన్నారు. మహిళల సైనిక, విజ్ఞాన, ఆర్థిక పురోగతి, అన్ని రంగాలలో తమదైన ప్రతిభను దేశ అభ్యున్నతకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ వీశా ఫెర్రర్, చైర్ పర్సన్ తిప్పేస్వామి, మరియు ఇతర డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి, లీల సుజిత్, జులేఖ, కృష్ణవేణి, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్‌గా రవికుమార్ రెడ్డి ...

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయలచెరువు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి జోన్ చైర్మన్‌గా శనివారం ఎన్నికయ్యారు. గతే దాది రవికుమార్‌రెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ సంవత్సరం జోన్ చైర్మన్ గా ఎన్నుకున్నట్లు ప్రస్తుత రాయలచెరువు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూర్యనారా యణ తెలిపారు. తాడిపత్రి లయన్స్ క్లబ్, తాడిపత్రి మహిళా క్లబ్, గుత్తి లయన్స్ క్లబ్, రాయల చెరువు లయన్స్ క్లబ్ ఈ నాలుగు క్లబ్బులు రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత సేవలు కొనసాగిస్తా యని ఆశిస్తున్నట్లు తెలిపారు. సభ్యులందరి సహకారంతో క్లబ్‌ను ఉన్నతస్థితికి తీసుకెళ్తానని రవికుమార్‌రెడ్డి తెలిపారు.

అదెప్ప కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కాలువ

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గం మండల పరిధిలోని మెచ్చిరి గ్రామంలో ఇటీవల జరిగిన టిడిపి కార్యకర్త అదెప్ప ను దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే, ఈ సంఘటన జరిగినప్పుడు ఎమ్మెల్యే కాలవ విజయవాడలో ఉన్నందున రాలేకపోయారు,శనివారం రోజు మెచ్చిరి గ్రామనికి చేరుకొని అదెప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మీ కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు,హత్య చేసిన నిందితుడిని శిక్ష పడేంతవరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు,తెలుగుదేశం పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సరైన ఆహారం మెనూ ప్రకారం అందించాలి

- ఎమ్మెల్యేబండారు శ్రావణి శ్రీ
- అంగన్వాడీ, వికలాంగుల, ప్రాథమిక పాఠశాలల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజక వర్గం, పుట్లూరు మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రం, వికలాంగుల పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సురక్షితమైన తాగునీటి సౌకర్యం విద్యార్థులకు అందక పోవడంతో ఎమ్మెల్యే అధికారుల పై అసంతృప్తి అసహనం వ్యక్తం చేశారు.ఒక సంవత్సర కాలం నుండి చైల్డ్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ విధులకు గైర్హాజరయిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే అవాక్కయ్యారు. మోడల్ స్కూల్ మరియు మోడల్ స్కూల్ హాస్టల్‌లోని సిబ్బందికి కొన్ని నెలల నుండి జీతాలు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, అక్కడ త్రాగునీరు,కనీస అవసరాలకు ఉపయోగించే నీటి సౌకర్యం లేకపోవడం. కాలంచెల్లిన ఆహార ఉత్పత్తులు, పాడైన కాయగూరలు, పండ్లను చూసి విస్తుపోయారు.

విద్యార్థులకు సరిపడ పాలు లేకపోవడం .బాత్రూంలో తగిన సౌకర్యాలు సక్రమంగాలేవని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ వంటల్లో నాణ్యత గల ఆహార సరుకులు, కాయగూరలు సురక్షిత తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థిని విద్యార్థులకు సక్రమమైన ఆహారం అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైభవంగా కొనసాగుతున్న గూడూరు కుల్లాయస్వామి ఉత్సవాలు

కిటకిటలాడుతున్న క్యూలైన్లు

విశాలాంధ్ర-శింగనమల : నార్పల మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలసిన గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భగంగా శనివారం ఆరవ రోజు కావడం అందులోనూ రెండో శనివారం సెలవు దినం కావడంతో ఒక్కసారిగా భక్తులు కుల్లాయి స్వామి దర్శనానికి భారీగా తరలివచ్చారు. అంచనాలకు మించిావడంతో భక్తులను నియంత్రించడం పోలీసులకు కత్తిమీద సాములా మారింది. ఒకవైపు భక్తుల తోపులాట మరొకవైపు కుల్లాయి స్వామి అగ్నిగుండం సెగ.. పోలీసుల తీరు భక్తులు భరించలేకపోతున్నారు. ముఖ్యంగా స్వామి వారి దర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్ ముందుకు సాగక అందులో చిక్కుకున్న పలువురు మహిళలు చిన్నా రులు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో రేపు చిన్న సరిగెత్తు ఆదివారం పడటంతో సాధారణ భక్తులు కూడా భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది. చిన్న సరిగత్‌లో భాగంగా కుల్లాయి స్వామిని దర్శించుకునేందుకు చక్కెర పానకాలు నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ. సుదూర ప్రాంతాల నుండి చిన్న సరిగెత్తు రోజు ఉదయం నుండే గూగూడు చేరుకుంటారు, అధికారులు ప్రజాప్రతి నిధులు ఎన్ని సమావేశాలు నిర్వహించి ఎన్ని ఏర్పాటు చేసినా ఆలయ సమీపంలో ఉన్న ఇరుకైన ప్రదేశంలో భక్తులకు అసౌకర్యాలు తప్పడం లేదు. వచ్చే ఏడాదికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఆలయ పరిసరా లను వెడల్పు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

జీపీఎస్ అమలుకు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాం

- ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు..

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ : సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉన్న దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడుదల చేయలేదని, ఇప్పుడు బ్యాక్ డేట్‌తో జీపీఎస్ అమలుచేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని ఎస్టీయూ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్. రమణారెడ్డి, ఎన్. రామాంజనేయులు తీవ్రంగా ఖండించారు. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జీపీఎస్‌లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం ఉద్యోగ ఉపాధ్యాయులు మోసపుచ్చుటమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలని ,తక్షణం పాత పెన్షన్ ని పునరుద్ధరించడానికి కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్‌లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

అక్రమాలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకుంటారు..

- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- ఒక కార్పొరేట్ ఆసుపత్రి దుశ్చర్యలు అడ్డగింత

విశాలాంధ్ర-అనంతపురం:
అనంతపురం నగరంలో అక్రమ నిర్మాణాలు, నిబంధనల అతిక్రమణకు ఎవరు పాల్పడినా తగిన మూల్యం చెల్లించాల్సిందేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. డబ్బుందని ఎలాంటి అక్రమాలైనా చేస్తామనుకుంటే.. నేనుండగా ఇలాంటి వాటిని సాగనివ్వన్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఒక కార్పొరేట్ ఆసుపత్రి అక్రమంగా రోడ్డు తవ్వి డ్రైన్ నిర్మాణం చేపట్టారు. రోడ్డును అడ్డంగా తవ్వి అర్ధరాత్రి పనులను చేపడుతున్నారంటూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కి ఫోన్ ద్వారా శ్రీనగర్ కాలనీవాసులు సమాచారం అందించారు. వెంటనే స్పందించి పనులను నిలిపివేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అదేశించారు. జనవాసాల్లోకి ఆసుపత్రి వ్యర్థాలను వదలడానికి పూనుకున్న కార్పొరేట్ ఆసుపత్రి చర్యలను అడ్డుకున్నారు. ఇవాళ ఉదయం నేరుగా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మున్సిపల్ అధికారులను పిలిపించి.. వీటికి ఎవరు అనుమతులు ఇచ్చారు.. ఇలాంటి అక్రమాలను ఎందుకు ప్రోత్సహిస్తున్నారని ఫైర్ అయ్యారు. దీనికి పూర్తిగా టౌన్ ప్లానింగ్ , మున్సిపాల్టీ ఈఈనే బాధ్యత వహించాలని..వెంటనే వీటిని ఆపివేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో ఎవరైనా సరే నిబంధనలకు విరుద్ధంగా వెళ్తాం, అక్రమాలకు పాల్పడుతామంటే దానికి తగిన మూల్యం చెల్లించుకుంటారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు..

పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలకు ఏఐసీటీఈ గ్రాంటు మంజూరు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల పరిశోధన, అభివృద్ధి విభాగం (ఆర్,డి) ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను ప్రతిపాదించిన ..ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ" పరిశోధన, దేశ అభ్యున్నతకు తోడ్పాటును అందించేందుకు ఏఐసిటిఈ ఏటిఏఎల్ బేసిక్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చేపట్టేందుకు 3.5 లక్షల గ్రాంటును పీవీకేకే ఐటీ ఆర్అండ్‌డీ, ఈ ఈ ఈ విడుదల చేశారు.దేశ వ్యాప్తంగా కొన్ని వేల కళాశాలలు ఏఐసిటిఈ గ్రాంటు కు ప్రతిపాదనలు పంపిస్తే అందులో కేవలం 350 కళాశాలలకు మాత్రమె ఆమోదం తెలిపిందని అందులో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల కూడా ఒకటిగా నిలవటం ఎంతో హర్షనీయమని కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ తెలిపారు. ఈ గ్రాంటు భవిష్యత్తులో పీవీకేకే ఆర్అండ్‌డి ఆధ్వర్యంలో నిర్వహించ బడే మరిన్ని గొప్ప గొప్ప పరిశోధనలు, ఆవిష్కరణలకు ప్రోత్సా హకంగా మారిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు తెలిపారు.ఈ మైలురాయిని సాధించడంలో కృషి చేసిన ఆర్ , డి డీన్ డా.కే.సి.కుళ్ళాయప్ప, అటల్ ఎఫ్‌డిపి కన్వీనర్ జి.శ్రీనివాసన్, కో కన్వీనర్ డా.బి.హరి ప్రసాద్, ఆనంద్ దంపెళ్ళ తదితరులను కళాశాల కోశాధికారి శ్రీమతి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.దీప్తి జోర్డాన అభినందించారు.

దుర్గంలో గంజాయి పట్టువేత

మామిడి తోటలో రహస్యంగా 4 గంజాయి మొక్కల సాగు

విశాలాంధ్ర-రాయదుర్గం : రాయదుర్గం మండలంలోని టి.వీరాపురం గ్రామ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడినట్లు సెబ్ అడిషనల్ ఎస్పి రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సందీప్ కుమార్ కు చెందిన 9 ఎకరాల, పొలంలో మామిడి చెట్లు సాగు చేశారు. మామిడి తోటకు గత 9 నెలల నుండీ వీరాపురంకు చెందిన చిలకర్రి వన్నూరుస్వామి కాపలాదారుడుగా ఉన్నాడు. మామిడి తోటలో బంతి పూల మొక్కలు, కనకంబరాల మొక్కలతో పాటు అంతర్ పంటగా 4 గంజాయి మొక్కలను రహస్యంగా సాగు చేశాడు. సెబ్ విభాగం డి.టి.ఎఫ్ సి.ఐ వెంకటలక్ష్మికు పక్కాగా సమాచారం అందడంతో. ఎస్పీ గౌతమిసాలి ఐపిఎస్ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో ఎ.ఇ.ఎస్ మంగు శ్రీరాం, రాయదుర్గం సెబ్ సి.ఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం రోజున సాయంత్రం సదరు తోటలో దాడులు నిర్వహించారు. రహస్యంగా అంతర్ పంట కింద సాగు చేసిన 4 గంజాయి మొక్కలను గుర్తించి సీజ్ చేశారు. వీటి బరువు సుమారు7.25 కిలోల బరువు ఉన్నట్లు అధికారులు తెలిపారు. చిలకరి వన్నూరు స్వామి సెబ్ అ ధికారులు అదుపులో తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి చిలకర్రివన్నూరు స్వామిని కోర్టు హాజరుపరిచారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-రాప్తాడు: రక్తదానం ప్రాణదానంతో సమానమని మాంటిస్సోరి ఎలీట్ పాఠశాల ఎండీ కృష్ణభరత్, కరస్పాండెంట్ కృష్ణసమీరా అన్నారు. మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం పాఠశాల వ్యవస్థాపకురాలు విద్యాప్రదాత కళ్యాణమ్మ12వ వర్ధంతిని సందర్భంగా ఆ పాఠశా లలో శనివారం రక్తదాన శిబిరంతోపాటు వ్యాధిగ్రస్తులకు చికిత్సలు చేశారు. ఏర్పాటు చేశారు. కళ్యాణమ్మ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని సమాజ సేవ చేయాలని విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

వరుణదేవా.. కరుణించవా..!

- వరుణుడి కోసం కప్పలకు ఊరేగింపు

విశాలాంధ్ర-శింగనమల : రైతులు విత్తనం విచ్చేందుకు వరుణుడి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు.

విత్తనం సమయం ఆసన్నమైనందున వరుణుడు కరుణించకపోవడంతో రైతులు వర్షం కోసం గ్రామాలలో కప్పమ్మలను ఊరేగిస్తూ, గాడిదలకు పెళ్లిళ్లు చేస్తూ, భజనలు, యాగాలు యజ్ఞాలు, అనేకం చేస్తున్నారు. మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో శనివారం గ్రామస్తులు కప్పమ్మలను గ్రామంలో ఊరేగిస్తూ భజనలు చేస్తూ గ్రామంలో కలియ తిరిగారు, విత్తనాలు సిద్ధంగా ఉంచుకున్న రైతులు వర్షం రాకపోవడంతో దిగాలుగా ఉన్నారు. ఓ వరుణ దేవా! కరుణించవా! అంటూ భక్తితో రైతులు భజనలు చేస్తున్నారు. వరుణ దేవుడు కరుణించి రైతుల ఆవేదన తీర్చాలని కోరుతున్నారు.

వరుణుడి కోసం కప్పలను ఊరేగిస్తున్న బండమీద పల్లి గ్రామ ప్రజలు

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 14, జులై 2024

అట్టహాసంగా యూటీఎఫ్ స్వర్ణోత్సవ క్రీడా వేడుకలు

- జిల్లా స్థాయి క్రీడలను ప్రారంభించిన సబ్ కలెక్టర్ అపూర్వ భరత్

విశాలాంధ్ర-పెనుకొండ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు, కీ"శే" రామాంజనేయులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వారి జ్ఞాపకార్థం, జిల్లా స్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ ను పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రికెట్ ను ప్రారంభించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి క్రికెట్ లో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం వల్ల ఒత్తిడి లేని బోధనను కొనసాగించుటకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియచేశారు. ఈ రకంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయ మని నాయకులను కొనియాడారు. అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, సుధాకర్ లు మాట్లాడుతూ ఈ క్రికెట్ పోటీలు జులై -13 వ తేది నుంచి ఆగష్టు చివరి ఆదివారం వరకూ సెలవు దినాలలో నిర్వహిస్తున్నామని ఈ అవకాశం ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో . భూతన్న, నరేష్ కుమార్, హరికృష్ణ, నారాయణ స్వామి, మహాలింగప్ప, నబీ, గంగాధర్,నరేష్, షణ్ముగాం , మారుతీ, జన విజ్ఞాన వేదిక నాయకులు, హరి, ఎన్జీఓ నాయకలు నాగార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు. శనివారం జరిగిన మొదటి మ్యాచ్ హిందూపూర్ వర్సెస్ అగళి జట్ల మధ్య జరిగింది. టాస్ గెలచి మొదట బ్యాటింగ్ చేసిన అగళి జట్టు నిర్ణీత 12 ఓవర్స్ 101 పరుగులు చేశారు. హిందూపూర్ జట్టు 79 పరుగులు మాత్రమే చేసింది. 22 పరుగులు తేడాతో అగళి జట్టు గెలుపొందింది. మధ్యాహ్నం రెండవ మ్యాచ్ రొళ్ల వర్సెస్ చిలమత్తూరు మధ్య జరిగింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రొళ్ల జట్టు 12 ఓవర్స్ కి 82 పరుగులు చేశారు, చిలమత్తూరు జట్టు 48 పరుగులు చేసి ఆలౌట్ ఐయింది. రొళ్ల జట్టు 35 పరుగుల తేడా తో గెలుపొందింది.

పెళ్లి రోజే పైలోకాలకు..

గోరంట్లలో అనుమాన స్థితిలో బేకరీ మాస్టర్ మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీ రాఘవేంద్ర బెంగళూరు బేకరిలో మాస్టర్‌గా పనిచేస్తున్న షేక్ రఫీ అను వ్యక్తి మేడపై గల ఓపెన్ ప్లేస్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన వెలుగుచూసింది. సీఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు. అనంత పురం నగరానికి చెందిన షేక్ రఫీ ధర్మవరం పట్టణం లో కాపురం ఉంటున్నాడు. అయితే గోరంట్ల శ్రీ రాఘవేంద్ర బెంగళూరు బేకరీ మాస్టర్ రఫీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతునికి భార్య తస్లిమ్ పిల్లలు మెహస్మిన్,షేక్షావలి ,షాషావలి ఉన్నారు. రఫీక్ గత కొంతకాలంగా గోరంట్ల పట్టణంలోని బెంగళూరు బేకరీలో మాస్టర్‌గా పనిచేస్తూ వస్తున్నారని రోజు వారి పనుల్లో భాగంగా శుక్రవారం రాత్రి తన పని ముగించుకొని బేకరీ సమీపంలోని తన మిత్రులతో కలిసి ఉండే రూముకు వెళ్లాడు. శనివారం తెల్లవారు జాముకు అతను శవమై పడి ఉన్నాడని పోలీసులు తెలిపారు. రఫీక్ మూడు అంతస్తులపైన టెర్రస్ పై శుక్రవారం రాత్రి మద్యం సేవించేందుకు పైకి వెళ్లినట్లుగా అక్కడ ఉన్న మద్యం గ్లాసులు , బాటిళ్లను బట్టి తెలుస్తోంది, ప్రధానంగా మృతుడు రఫీ తలపై రక్త గాయాలు ఉండడం, కంటి నుంచి రక్తం కారడం వంటి ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. రఫిక్ ను ఎవరైనా హత్య చేశారా, లేక ఏదైనా అక్కడ ప్రమాదం జరిగిందా అని అనుమానాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని రోదించారు, భార్య తస్లీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలాన్ని సీఐ సుబ్బరాయుడు, క్లూస్ టీమ్ ద్వారా వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండకు తరలించారు.

జీపీఎస్ గెజిట్ నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేసిన యూటీఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ : కూటమి ప్రభుత్వం శుక్రవారం రోజున ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా జిపిఎస్ గెజిట్ నోటిఫికేషన్ ను తీసుకురావడాన్ని వ్యతిరేకస్తూ యుటిఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, శనివారం పెనుకొండ పట్టణం నందు గల అంబేద్కర్ కూడలి లో గెజిట్ నోటిఫికేషన్ కాపీలను దగ్ధం చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, సుధాకర్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వాన్ని సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల కోరితే, దానికి విరుద్ధంగా జిపిఎస్ అమలు చేస్తానని చెప్పింది.. అయితే ఉద్యోగ ఉపాధ్యాయుల పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవో విడుదల చేయ లేదని, తెలియజేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బ్యాక్ డేట్‌తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని, తీవ్రంగా ఖండించారు. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం ఉద్యోగ ఉపాధ్యాయులు మోసపుచ్చడమే అన్నారు.

విద్యా వ్యవస్థను పటిష్ట పరచుకోవాలి ఎంఈఓ గోపాల్ నాయక్

విశాలాంధ్ర-ధర్మవరం : విద్యా వ్యవస్థను పటిష్ట పరచుకోవాల్సిన అవసరం బాధ్యత అందరిపై ఉందని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. శనివారం గుంటూరు గీతా రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి విద్యా సదస్సులో శ్రీ సత్యసాయి జిల్లా తరఫున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపిన విధంగా నేటి సమాజంలో విద్యావ్యవస్థను పటిష్టపరుచుటకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో తగిన సలహాలు, సూచనలు ఇవ్వా మన్నారు. జీవో నెం 117ను రద్దు పరచడం, ఎం ఈ ఓ-1, ఎంఈఓ-2 పేర్లను తీసివేసి అకాడమిక్ అండ్ అడ్మినిస్ట్రేషన్ పేరు మార్చాలని తెలిపారు. ఎంఈఓ-2 పంచాయతీరాజ్ తరఫున, ఎంఈఓ-1 ప్రభుత్వ పాఠశాల తరఫున సమానమైన హక్కులు కల్పించడం జరుగుతుం దని తెలిపారు. వీటిని అమలుపరచగలిగితే విద్యావ్యవస్థ మరింత మెరుగుపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామకృష్ణ, సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర మాజీ యూటీఎఫ్ అధ్యక్షులు, అనంతపూర్ జిల్లా నుంచి గురు ప్రసాద్‌తో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ న్యాయవాదుల సంఘం అడ్ హక్ కమిటీ ఏర్పాటు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో హెూం లో శ్రీ సత్య సాయి జిల్లా బీసీ న్యాయవాదుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ షాకే నరేష్ అట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా గౌరవ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాదులు జిసి. నల్లప్ప, ఏ. కృష్ణమోహన్, అధ్యక్షుడిగా మేకల రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా కే.అశోక్‌కుమార్ నియమించబడింది. త్వరలో పూర్తి దశలోనే కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. బీసీ న్యాయవాదుల సమస్యలపై పోరాటాలు సెల్ఫీ పరిష్కరించే దిశలో కృషి చేస్తామని కమిటీ వారు పేర్కొన్నారు. సమావేశంలో న్యాయవాదులు మహేష్, కిషోర్ కుమార్, బిల్లెరవి, సాకే రామాంజనేయులు, బాబు, బిళ్లె నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ కొండపై 108 అడుగుల లక్ష్మీనరసింహస్వామి

విగ్రహ ఏర్పాటుకు మార్గం సుగమం

- మౌలిక సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి ఆమోదం
- త్వరితగతిన పనులకు ఇస్కాన్ నిర్ణయం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలో 108 అడుగుల లక్ష్మీనర సింహస్వామి విగ్రహం ఏర్పాటుకు ఇస్కాన్ వారు సంసిద్ధం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణానికి విగ్రహం ఏర్పాటుకు పేనుకొండ కొండమీద 2.50 హెక్టార్ల భూమిని ప్రభుత్వం కేటాయించింది. అలాగే కొండమీదకు వెళ్లడానికి రెండు వరుసల రహదారిని ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఎటువంటి ప్రగతి లేక ఈ ఆలయ నిర్మాణపు పనులు జరగలేదు . అయితే ఈ ఆలయ నిర్మాణానికి అవసరమైన విద్యుత్తు నీటి సరఫరా అవసరమైనందున టీడీపీ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటుందని శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని కోలనకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అనంత శేష స్థాపన కార్యక్రమంలో స్పష్టం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పెనుకొండలో నిర్మించదలచిన లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఇస్కాన్ వారు ఈ కార్యక్రమాన్ని మూడు సంవత్సరాలలో పూర్తి చేయవలసి ఉన్నది తెలపడంతో సభలో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షులు, ఛైర్మన్ గ్లోబల్ హరే కృష్ణ మూవ్‌మెంట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్, మధుపండిత్ దాస్‌తో సమావేశమై విగ్రహ ఏర్పాటు మీద చర్చలు జరిపిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ మంత్రి మాట్లాడుతూ ఇస్కాన్ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని పని ప్రారంభించడానికి ముందుకు రావాలని మౌలిక వసతుల కల్పనకు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూస్తామని ఇస్కాన్ వారికి తెలపడంతో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారని మంత్రి తెలిపారు.

కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - అగళి : కేంద్ర రైల్వే భారీనీటిపారుదల శాఖమంత్రి సోమన్నకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వగృహం మడకశిర టీడీపీ కార్యాలయంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హిందూపురం ఎంపీ పార్థసారథి మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కిసాన్ మోర్చా జోనల్‌ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ ఘన స్వాగతం పలికారు. 2006 సం లో ఎంపీ నిజాముద్దీన్ సహాయంతో మడకశిర మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మొట్టమొదటిసారిగా రాయదుర్గం నుంచిమడకసిర మీదుగా తుమకూరుకురైల్వే లైన్ మంజూరు చేయించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరగా వెంటనే స్పందించిన కేంద్ర ప్రభుత్వం రైల్వే లైన్ ను గతంలోమంజూరు చేయడం జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ

తెలుగుదేశం ప్రభుత్వ హయంలో నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రైల్వే లైన్‌కు నిధులను మంజూరు చేసారని, అయితే గత వైసిపి ప్రభుత్వం రైల్వే లైనుకు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకుండా పనులను నిలబెట్టిందని చెప్పారు. కేంద్ర మంత్రి సోమన్న మాట్లాడుతూ మడకశిరకాంగ్రెస్ పార్టీ నాయకులు మడకశిరకు రైల్వే లైన్ మేము తెచ్చామని చెబుతారే కానీ రాయదుర్గం నుంచి తుమకూరు రైల్వే లైన్‌కు కృషి చేయలేదని చురకలంటించారు. కేంద్ర రైల్వే మంత్రివర్యులు సోమన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎంపి పార్థసారథి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ తో కలిసి మడకశిర పట్టణం హిందూపురం రోడ్డు నందు రాయదుర్గం నుంచి తుమకూరు రైల్వే లైన్ నిర్మాణ పనులను సందర్శించారు. రైల్వే లైన్ నిర్మాణం జరుగు స్థలంలో ఉన్న గృహ బాధితులకు నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. 2026 కల్లా రైల్వే లైన్ పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మడకశిర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మంత్రి సోమన్నకు వినతి

విశాలాంధ్ర-అగళి : వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి సోమన్నకు శనివారం వాల్మీకి కులస్తులు వినతి పత్రం అందజేశారు. మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి స్వగృహానికి రైల్వే శాఖ మంత్రి సోమన్న విచ్చేశారు. రాయదుర్గం నుంచి తుమకూరుకు రైల్వే లైన్ పూర్తి చేయాలన్న సంకల్పంతో ఎంపీ పార్థసారథి మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అభ్యర్థన మేరకు మంత్రి సోమన్న మడకశిరకు విచ్చేశారు. ఇందులో భాగంగా వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని వాల్మీకి కులస్తులు కోడి పల్లి రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మంత్రి సోమన్న మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కోడి పల్లి రమేష్ మంత్రి సోమన్నను ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఒక్కలిగా కులస్తులను ఓబీసీ జాబితాలోకి చేర్చాలని మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి మాజీ ఎంపీపీ నరసింహప్ప మాజీ సర్పంచ్ శివకుమార్ తదితరులు వినతిపత్రం అందజేశారు. సోమన్న పర్యటనకు మండలం నుంచి జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ మాజీ ఎంపీపీ

మోటార్ వెహికల్ చట్టంపై విద్యార్థులకు అవగాహన...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మోటార్ వెహికల్ చట్టమునకు సంబంధించిన కొన్ని విషయాలను కోర్టు అడ్వకేట్ బాలసుందరి, వన్ టౌన్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నాగ పవన్ కుమార్ విద్యార్థులకు పలు చట్టాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన చట్టాలు గూర్చి విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరు కూడా వెహికల్ను నడప రాదని, మైనర్ అయిన విద్యార్థులు టూవీలర్లను నడపకూడదని తెలిపారు. తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ టూ వీలర్స్ ఇవ్వకూడదని వారు స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు వచ్చిన అనుమానాలను కూడా వారు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఎన్ఎస్ఎస్ అధికారులు కొల్లాయి రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: చెరువు కట్ట వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి అష్టోత్తర శతనామ అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని వెండి ఆభరణాలతో, వివిధ పూలమాలలతో, తమల పాకులు, తులసి మాలలతో అలంకరించిన వైభవం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అర్చకులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దైవభక్తిని అలవర్చుకోవాలని, ఆ అలవాటు కుటుంబానికి ఎంతో సుఖశాంతులను చేకూర్చుందని తెలిపారు. ఈ ప్రత్యేక పూజలు భక్తాదులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

గూగుడుకు ప్రత్యేక బస్సులు..

విశాలాంధ్ర-ధర్మవరం : గూగూడు ఉత్సవాలను పురస్కరించుకొని ధర్మవరం నుండి గూగూడుకు ఈనెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు తిప్పనున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ధర్మవరం నుండి గూగూడుకు వయా బత్తలపల్లి, నార్పల మీదుగా గూగూడు వెళ్తుందని,, పెద్దలకు 70 రూపాయలు పిల్లలకు 40 రూపాయలు చార్జీ ఉంటుందని తెలిపారు. రిజర్వేషన్ సౌకర్యం ఉండదని, బస్సులోనే టికెట్లు ఇసప్తారని చెప్పారు. త్వరలో ధర్మవరం నుండి అయోధ్య, ధర్మవరం నుండి బెంగళూరు బస్సులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ధర్మవరం నుండి చెన్నై వయా కదిరి, తిరుపతి, మదనపల్లి ,చెన్నై మీదుగా సూపర్ లగ్జరీ బస్సును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దలకు చెన్నైకు 775 రూపాయలు, పిల్లలకు 400, అదేవిధంగా తిరుపతికి పెద్దలకు 500 రూపాయలు, పిల్లలకు 20 రూపాయలు ఛార్జి ఉంటుందని తెలిపారు. చెన్నైకు వెళ్లే ప్రయాణికులకు తిరుమల దర్శనం టికెట్లు కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతిరోజు ధర్మారం నుండి చెన్నైకు రాత్రి 8 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు చేరుతుందని, అదేవిధంగా చెన్నైలో రాత్రి 7 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు చేరుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తాదులు, ప్రయాణికులు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.0 కార్యక్రమంలో శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కీర్తిశేషులు రామకృష్ణమాచార్యుల వర్ధంతి

ఆకట్టుకున్న పౌరాణిక నాటకం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని కళాజ్యోతిలో 140 సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీ వేంకటేశ్వర సురభి థియేటర్-సురభి జయచంద్ర వర్మ హైదరాబాద్ బృందం వారిచే నిర్వహించిన భక్తా ప్రహల్లాద పౌరాణిక నాటకం అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత కళాజ్యోతిలో కీర్తిశేషులు ధర్మవరం రామకృష్ణమాచార్యుల వర్ధంతి సభను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, బాల గొండ రామకృష్ణ, ఉపాధ్యక్షులు సింగనమల రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర నాటక పితామహుడిగా రామకృష్ణ చార్యులు ప్రసిద్ధిగాంచారని, స్వయంగా వారు 30 నాటకాలు రచించి దర్శకత్వంతో పాటు నటన కూడా నిర్వహించారని తెలిపారు. తొలుత కళాజ్యోతి కమిటీ వారు కీర్తిశేషులు రామకృష్ణమాచార్యుల విగ్రహానికి, సిరి గాయకుడు కీర్తిశేషులు గంటసాల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రామకృష్ణ చార్యులు ధర్మవరంలో జన్మించారని తదుపరి మేనమామ బళ్లారిలో వారు పెరగడం లో బళ్లారిలో 1886లో నరస వినోదిని సభలో నాటకంగా నీ ప్రారంభించారని తెలిపారు. అప్పటినుంచి వారు జీవించేంతవరకు వారి నాటకాలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ముగ్ధుల్ని చేశాయని తెలిపారు. అలాంటి మహావ్యక్తి ధర్మవరంలో పుట్టడం నిజంగా అదృష్టం అన్నారు. అనంతరం హైదరాబాద్ బృందం అయినా శ్రీ వెంకటేశ్వర సురభి థియేటర్-సురభి జయచంద్ర వర్మ వారిచే ప్రదర్శించబడిన భక్త ప్రహల్లాద పౌరాణిక నాటకం ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్త ప్రహ్లాద లోని ప్రతి ఘట్టం అందరినీ ఉత్తేజపరిచాయని తెలిపారు. ఇటువంటి నాటక ప్రదర్శన మహా కళాజ్యోతిలో ప్రదర్శించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కళాజ్యోతి ఎల్లప్పుడూ కూడా కళాకారులకు నిలయమై ఉంటుందని, భవిష్యత్ తరాలకు కూడా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ పౌరాణిక నాటకములు ఈ నెల 13, 14వ తేదీ ఆదివారం కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆదివారం పాతాళభైరవి జానపద నాటకం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాజ్యోతి డైరెక్టర్లు జగ్గా వేణుగోపాల్, పళ్లెం వేణుగోపాల్, పెద్దారెడ్డి, రాంప్రసాద్, రమేష్, మధుసూదన్, అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి..

- ఆచూకీ వివరాలు తెలపండి..
- ధర్మవరం జీఆర్ పి రైల్వే పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని జంగాల పల్లి-చిగిచెర్ల రైల్వే స్టేషన్ మధ్య ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడం జరిగిందని ధర్మవరం రైల్వే జిఆర్పి ఎస్సై వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి 25 నుండి 30 సంవత్సరాల లోపు గల గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడనీ, శరీరం మీద ఎటువంటి బట్టలు లేవు అని, ఇతనికి కుడికాలు కుడి చేయి అవిటితిగా ఉన్నదని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి గూర్చి ఎవరికైనా వివరాలు తెలిసిన యెడల ధర్మవరం జిఆర్పి పోలీస్ స్టేషన్ నందు గాని సెల్ నెంబర్ 9440 627640 కు గాని 9951325345 కు గాని సమాచారం అందించాలని తెలిపారు.

అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం : అంగన్వాడి టీచర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు పట్టణంలోని ఎన్జీవో హెూంలో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీదేవితో పాటు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రాజెక్ట్ నాయకురాలు చంద్రకళ, సరస్వతి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనంతో పాటు గ్రాట్యూటీ అమలు చేయాలని, పెన్షన్స్ ఏర్పాటు చేయాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రధానంగా అంగన్వాడీ వర్కర్లకు భారంగా మారుతున్న యాపులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఓకే యాప్ ద్వారా పనిచేయించాలని పేస్ యాప్ లను రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులను కాయగూరల బిల్లులను చెల్లించాలని, మెనూ చార్జీలను పెంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దన్న సిఐటియు నాయకులు ఎస్హెచ్ భాష, ఆదినారాయణ, అయూబ్ ఖాన్, జేవి. రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ ఘనపరిచిన రూపా రాజా పీసిఎంఆర్ విద్యార్థులు

పాఠశాల డైరెక్టర్ రూప రాజా కృష్ణ

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని నాగులూరు వద్దగల రూపా రాజా పీసీఎంఆర్ విద్యార్థులు ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరచడం జరిగిందని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్ రూప రాజా కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న జె.సాయి సమితారెడ్డి, 6వ తరగతి చదువుతున్న సి.హేన్సిక రాష్ట్ర టాపర్స్‌గా నిలిచి నగదు బహుమతిని సాధించడ జరిగిందన్నారు. ఇంకనూ ఆరుగురు విద్యార్థులు ఎక్సలెంట్ మెడల్ విన్నర్ అవార్డ్స్ కూడా సాధించారని తెలిపారు. 25 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ని కూడా సాధించారని, 15 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్స్ ,15 మంది విద్యార్థులు బ్రాంచ్ మెడల్స్ ను సాధించారని తెలిపారు. అనంతరం రూపా రాజా కృష్ణ, హర్షవర్ధన్, కర్రెస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, బోధ నేతల బృందం, తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా రెడ్ డే వేడుకలు... పాఠశాలలో రెడ్డే వేడుకలను విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రపంచమంతా రంగులతో నిండి ఉంది ఉందని రంగులు లేని లోకం మన ఊహలకు అందదని తెలిపారు. ఎరుపు ధైర్యాన్ని, ధైర్యాన్ని ఇస్తుందని, బలాన్ని శక్తిని కూడా సమకూరుస్తుందని తెలిపారు. తదుపరి విద్యార్థులందరూ ఎరుపు రంగు దుస్తులతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉన్నారని తెలిపారు. ఎరుపు రంగు వస్త్రధారణ అందరిని ఆకట్టుకుందని తెలిపారు. ఈ